31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం,సెప్టెంబర్ 09 , 2026 పేజీలు : 8

## అంజన్నను దర్శించుకున్న హైడ్రా కమిషనర్



**చురకలు విలేకరి, మల్యాల, సెప్టెంబర్ 8:** కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని ఐజీ, హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణా ధికారి ఎస్. అంజనా రెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో రంగనాథ్ కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రంగనాథ్ కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రంతో రంగనాథ్ను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మల్యాల సీఐ రాజుకుమార్, మల్యాల ఎస్ఐ సందీప్ కుమార్, కొడిమ్యాల ఎస్ఐ నరేష్కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు జితేంద్ర ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు రంజీవస్వామి, పర్యవేక్షకులు సునీల్కుమార్ పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- **జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**
- **ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి**
- **నిమజ్జనానికి ముందే అన్ని శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించాలి**
- **సెప్టెంబర్ 23, 24 తేదీల్లో నిమజ్జనం.. ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు**
- **పీస్ కమిటీ సమావేశంలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్ల పై సమీక్ష చేసిన కలెక్టర్**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం నేపథ్యంలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్తో కలిసి పాల్గొని ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి, రాయికల్ మొత్తం ఐదు మున్సిపాలిటీల్లో చేపడుతున్న ఏర్పాట్లపై సంబంధిత మున్సిపల్ కమిషనర్లను, గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారిని ప్లాన్ ఆఫ్ యాక్షన్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిల్లాలో పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకుంటున్నామనిఅదే మంచి సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించాలని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనాన్ని జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో వైభవోపేతంగా నిర్వహించాలని తెలిపారు.వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా, నిమజ్జన పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని అన్నారు.

**పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత...**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక సంస్థలు పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిమజ్జన పాయింట్ల వద్ద మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్సవ కమిటీ సభ్యులు కూడా పరిశుభ్రత విషయంలో పూర్తి సహకారం అందించాలని కోరారు.నిమజ్జన పాయింట్ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు జిల్లాలోని అన్ని నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు బ్యారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి 108 వాహనం, పాము కాటు నివారణ మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లను, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలినిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి షిఫ్ట్ వివరాలు తెలియజేయాలని సూచించారు.

**విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు...**

గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్కు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్కు అవకాశం లేకుండా విద్యుత్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి గణేష్ మండపానికి-మిగతా 2లో

### నేరాల నియంత్రణ,

## ఛేదనలో ప్రజల సహకారం ఎంతో కీలకం

**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్కుమార్**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** నేరాల నియంత్రణ, ఛేదనలో ప్రజల సహకారం ఎంతో కీలకమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బీర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కిడ్నాప్ కేసును అత్యంత వేగంగా ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన కాని స్టేబుల్ మల్లేష్, అలాగే పోలీసులకు విలువైన సహకారం అందించిన వెల్గటూర్ మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన సతీష్, ఏడుకొండలులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు. వివరాల్లోకి వెళితే రేకులపల్లి గ్రామానికి చెందిన బర్ల లక్ష్మీనారాయణను హనుమకొండకు చెందిన కొందరు వ్యక్తులు డబ్బులు అప్పుగా తీసుకుని -మిగతా 2లో

### శాంతియుత వాతావరణంలో

## గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి

- **గణేష్ పోర్టల్-2026లో మండపాల నమోదు తప్పనిసరి**
- **సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ స్టేషన్ల వారిగా ప్రత్యేక నిఘా**
- **గణేష్ ఉత్సవాల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా పాటించాలి**





**చురకలు ప్రతినిధి ,ఎల్లారెడ్డి పేట ప్రతినిధి 08 :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందించా లని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచిం చారు. ఈమేరకు ఈరోజు సిరిసిల్ల పట్టణ పరిధిలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వహకులు స్థానిక కౌన్సిల ర్లతో సమన్వయం సమావేశం నిర్వ హించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ...గత ఏడాది నిమజ్జనం సంద ర్భంగా జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించారు. జిల్లాలో అక్కడక్కడ ఇబ్బందులకు -మిగతా 2లో

## జగిత్యాల టౌన్ సీఐపై చర్యలు తీసుకోవాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** జగిత్యాల టౌన్ సీఐ పి.కరుణాకర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం జగిత్యాల పట్టణ ముస్లిం సెంట్రల్ కమిటి అధ్యక్షుడు ఎంఏ.బారీ జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 4న జగిత్యాల పట్టణంలో ముస్లిం సెంట్రల్ కమిటి అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగగా, తాను అధ్యక్షునిగా ఎన్నికయ్యాయని, తనకు ఎన్నికల కమిటి ఆధ్వర్యంలో ధృవీకరణ పత్రం అందించారని తెలిపారు. తాను ధృవీకరణ పత్రం అందుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో ముస్లిం కమ్యూనిటీ హాల్ వద్దకు వచ్చిన సీఐ కరుణాకర్ తనను ఇంటికి వెళ్లనివ్వకుండా కమ్యూనిటీ హాల్లోనే ఉండాలని, ఎన్నికల కమిటి ద్వారా రీకౌంటింగ్ నిర్వహించారని, 3 సార్లు రీకౌంటింగ్ నిర్వహించిన తానే గెలిచానని తెలిపారు. అయిన సీఐ కరుణాకర్ ఎన్నికల కమిటి సభ్యులను తిరిగి ఎన్నికలు నిర్వహించాలని కోరడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంలో రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని ఆరోపించారు. ఈ విషయమై విచారణ జరిపి టౌన్ సీఐ కరుణాకర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## హద్దు మీరుతున్న నిరసనలు...

**-త్రుటిలో ఎస్ఐకి తప్పిన ప్రమాదం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 08 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్వీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్ల శంకర్, వేముల వీరేశం దిష్టిబొమ్మ లను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు ప్రభుత్వ విధానాలు, ప్రజాప్రతినిధుల వ్యాఖ్యలను నిరసిస్తూ నినాదాలు చేశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసన కార్యక్రమం గురించి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. దగ్ధమవుతున్న దిష్టిబొమ్మ మంటలు ఆర్పే క్రమంలో తోపులాటలో దిష్టిబొమ్మను తొలగించే క్రమంలో దిష్టిబొమ్మలో పెట్టిన టపాసులు ఒక్కసారిగా పేలడంతో ఎస్సైరమేష్ వెనుకకు పడబోయి నిలదొక్కుకొని ప్రమాదం నుండి తృటిలో తప్పించుకోన్నారు. లేకుంటే ప్రమాదం జరిగి ఉండేది. ఈ నిరసనలు ఏమో కానీ, పోలీసులకు మాత్రం ఇబ్బందిగా మారడంతో స్థానికంగా చూస్తున్న ప్రజలు ఇవేం నిరసనలు మీరు చేసే నిరసన లు ప్రజలకు ఉపయోగపడేవి కావని రాజకీయాల కోసం, ప్రాణాలు పోయేటట్లు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిపేట సీఐ, ఎస్ఐలు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. నిరసనకారులను శాంతింపజేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.



## కర్షకుల సాగునీటి వ్యధ...

**చురకలు విలేకరి ఇబ్రహీం పట్నం; సెప్టెంబర్ (08):** ఒకప్పుడు జలకళతో కళకళలా డిన గంగనాల ప్రాజెక్టు నేడు వెలవెలబోయె పరిస్థితి నెలకొ ంది. ఎలినినో ప్రభావంతో ఆశీం చినంతగా వర్షలు లేక పోవటం తో గంగనాల ఆయకట్టు కు కాలువ ధ్వార వచ్చిన నీటీతో ఆయకట్టు రైతులు దిగువన ఉన్న పంట భుములలో వరిసాగును చేశారు. సెప్టెంబర్ నెలలోనే గంగనాలకు నీటి సామర్థ్యం తగ్గుముకం పట్టడం తో రైతులు ఆందోళనకు గురిచేస్తోంది. గోదావరి జలాలతో బీడు భూములను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో 1959లో నిర్మించిన గంగనాల ప్రాజెక్టు ప్రస్తుతం నిర్వహణ లోపాలతో తన ఉనికిని కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. రైతులు బుధవారం గ్రామ అభివృద్ధి కమిటీ సమక్షంలో శ్రమదానం చేసీ నిటీని గంగనాల అయకట్టుకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ముందే జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామ శివారులో గోదావరి నదిపై 1959 లో బారినీటీపారుధల మంత్రి జువ్వాడి నర్సింగరావు నేతృత్వంలో మత్తడి నిర్మించి గంగనాల ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దింతో ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి, యామాపూర్, ఫకిర్ కోండాపుర్, మల్లాపూర్ మండలం లోని నడికుట, మెగిలిపెట్, ఓబులపుర్, సంఘెంశ్రీరాంపుర్, దామరాస్ పల్లి, వాల్గోండ గ్రామాలకు సుమారు 5 వేల ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించేలా ఈ పథకాన్ని రూపొందించారు. దశాబ్దాల పాటు రైతుల పాలిట కల్పతరువుగా నిలిచిన గంగనాల, ఇప్పుడు నిర్లక్ష్యంతో క్షీణిస్తుంది.



# గణేష్ నవరాత్రులు ప్రశాంత....

**మొదటి పేజీ తరువాయి...** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని, మండపాలకు విద్యుత్ కనెక్షన్‌ను లైన్‌మెన్ ద్వారా ఏర్పాటు చేస్తారని తెలిపారు. ప్రజలు అనవసరంగా స్వయంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని ప్రమాదాలకు గురికావద్దని కలెక్టర్ కోరారు.

**మద్యం విక్రయాలపై కఠిన చర్యలు...**

నిమజ్జనం సందర్భంగా జిల్లాలో మద్యం విక్రయాలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని, మద్య నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గణేష్ మండపాల సమీపంలో ఎక్కడైనా బెల్ట్ షాపులు ఉంటే మద్యం విక్రయాలను నియంత్రించాలని సూచించారు.

**రూట్ మ్యాప్ ముందుగానే సిద్ధం చేయాలి...**

గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జన రూట్లలో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని, నిమజ్జన పాయింట్లకు అప్రోచ్ రోడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్ల కొమ్మలను తొలగించాలని, ఇంటర్నెట్, టీవీ కేబుళ్లు ఇబ్బంది కలిగించకుండా ముందుగానే సరిచేయాలని అన్నారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి వినాయక విగ్రహ మండపం తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని, ప్రతి మండపం వద్ద చేపట్టే ఏర్పాట్ల వివరాలను అధికారులు ముందుగానే తెలుసుకోవాలని అన్నారు. వివాదాస్పద ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేయకుండా ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ తదితర అత్యవసర సేవల కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సెప్టెంబర్ 23, 24 తేదీల్లో ప్రధానంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ముందుగానే జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జనం రోజున ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజా కార్యక్రమాలను సూర్యాస్తమయం కంటే ముందే సాయంత్రం ప్రారంభించేలా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రణాళిక చేసుకోవాలని కోరారు. విగ్రహాల తరలింపు వాహనాలను ముందుగానే బుక్ చేసుకోవడంతో పాటు, విగ్రహం తరలించే రూట్ మ్యాప్‌ను ముందుగానే ఫైనల్ చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన రూట్ మ్యాప్‌ను ఖరారు చేయాలని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వినాయక మండపాల సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపులు ఉంటే మద్యం విక్రయాలను నియంత్రించాలని, బెల్ట్ షాపుల సమాచారాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే పోలీసులకు అందించాలని ఆదేశించారు. నిమజ్జన పాయింట్ల వద్ద సమృద్ధిగా తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, ఆర్టీసీ నుంచి అవసరమైన డ్రైవర్లు, మెకానిక్‌లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం నిర్వహించేందుకు పోలీస్ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించి ఉత్సవాలను శాంతియుతంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ్ గౌడ్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఆర్డీవోలు, డిఎస్పి లు, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, పీస్ కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో....

**మొదటి పేజీ తరవాయి.....** పాల్పడిన వారిపై 8 కేసులు నమోదు చేయడం జరిగిందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు గణేష్ పోర్టల్--2026లో తమ మండపానికి సంబం ధించిన వివరాలను తప్పనిసరిగా https: //policeportal. tspolice. gov.in/index.htm నమోదు చేసుకో వాలని, ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద వాలంటీర్లు 24/7 అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని, మండపం వద్ద జరిగే అన్ని కార్యక్రమాలకు పూర్తి బాధ్యత మండప ర్వాహకులదేనని స్పష్టం చేశారు. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మండపాలన్నింటినీ జియో ట్యాగింగ్ చేయనున్నట్లు తెలిపారు. గణేష్ విగ్రహాల గమనం సమయంలో 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఉంటే ముందుగానే పోలీస్ శాఖకు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. నిమజ్జనం రోజున మండపం నుంచి నేరుగా నిర్దేశించిన నిమజ్జన ప్రదేశానికి వెళ్లాలని , నిర్ధేశించిన సమయానికి నిమార్జనం చేయాలన్నారు. సిరిసిల్ల మానేరు తీరంలో ఏర్పాటు చేయనున్న నిమజ్జన ప్రదేశంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా సరిపడా క్రేన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిబంధనలకు లోబడి ఉత్సవాలను నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ట్టపరమైన చర్యలు తప్పవని, మండపాలను పోలీస్ అధికారులు, బ్లూకోల్ట్ సిబ్బంది తరచూ సందర్శించి పరిస్థితులను పర్యవేక్షిస్తారని, మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడే వారిపై, అలాగే వాటిని నియంత్రించడంలో నిర్లక్ష్యం వహించే మండప నిర్వాహకులపై కూడా కేసులు మోదు చేస్తామని స్పష్టం చేశారు. మండపాలు, శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదు. గణేష్ నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాల వద్ద, శోభాయాత్ర మరియు నిమజ్జనం రోజున డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా డీజేలను వినియోగిస్తే డీజే నిర్వాహకులతో పాటు సంబంధిత మండప నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రాత్రి 10 గంటల వరకు మాత్రమే రెండు చిన్న స్పీకర్లను వినియోగించాలని సూచించారు.

**సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా....**

గణేష్ ఉత్సవాల సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తుందని ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు చేసే వారిపై, అలాగే వాస్తవాలను తెలుసుకోకుండా అలాంటి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ...

**మొదటి పేజీ తరువాయి...** తిరిగి చెల్లించలేదనే ఆరోపణతో రెండు కార్లలో వచ్చి కిడ్నాప్ చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిందితుల కదలికలను గుర్తించారు. ఈ క్రమంలో రాజారాంపల్లి సమీపంలో స్థానికులు సతీష్, ఏడుకొండలు అందించిన సహకారం తో ఒక కారును అడ్డుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మరో కారులో ఉన్న బాధితుడి ఆచూకీని కూడా పోలీసులు గుర్తించి సురక్షితంగా రక్షించారు. అనంతరం బాధితుడిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణతో పాటు నేరాలను వేగంగా ఛేదించడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమన్నారు. గ్రామాల్లో లేదా పరిసర ప్రాంతాల్లో ఏదైనా నేరం జరిగినా, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా సంఘటనలు గమనించినా, నేరానికి సంబంధించిన సమాచారం తెలిసినా ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజలు సకాలంలో అందించే సమాచారం, సహకారం నేరాల నియంత్రణతో పాటు కేసుల దర్యాప్తులో కూడా కీలకంగా మారుతుందని తెలిపారు. ఈ కేసులో రాజారాంపల్లి గ్రామస్తులు సతీష్, ఏడుకొండలు అందించిన సహకారం పోలీసుల దర్యాప్తులో ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు పోలీసులతో సమన్వయంతో వ్యవహరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కేసులో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, కొన్ని గంటల్లోనే కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దురుసు ప్రవర్తనకు నిరసన

**-కోరుట్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, సెప్టెంబర్ 08 :** తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ మంగళవారం కోరుట్ల పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.మహిళా ప్రజాప్రతినిధులపట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులకు ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం తగిన గౌరవం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాబు రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహిళానాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక చవితి పీస్ కమిటీ సమావేశానికి హాజరు కావాలి

**- ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్**




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో,భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేందుకు పీస్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఉదయం 11గంటలకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో సమావేశానికి మెట్‌పల్లి సీఐ సురేష్ బాబు,మండల రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులు హాజరుకాను న్నారని,వినాయక మండపాల ఏర్పాటు,విద్యుత్ భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నిర్వహణ, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి నిర్వాహకులకు సూచనలు అందజేయనున్నరని,అన్ని గ్రామాల సర్పంచులు,వినాయక మండపాల నిర్వాహకులు, యువజన సంఘాల సభ్యులు,హాజరై సమావేశం పాల్గోన్నారు.

## ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన డి.కిరణ్



**చురకలు విలేకరి,బీర్‌పూర్, సెప్టెంబర్ 8 :** బీర్‌పూర్ శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ నూతన కార్యనిర్వహణాధికారిగా డి.కిరణ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నల్లగొండ ఆలయ ఈవోగా పనిచేసిన కిరణ్,దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు సంకుటాల శ్రీనివాస్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పెద్ద సంతోష్, చిన్న సంతోష్,మధుచార్యులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి శేషవస్త్రంతో ఆశీర్వదించారు.

# ఇందిరాగాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నేతల రాస్తారోకో

**-కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వ్యాఖ్యలకు నిరసన**

**- ప్రజా ప్రభుత్వం, పోలీసు వ్యవస్థను కించపరిచే వ్యాఖ్యలు మానుకోవాలి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (08) :** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ ఎస్ నాయకులు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద మంగళవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం, అభివృద్ధి కార్యక్రమాలను విస్మరిస్తూ రాజకీయ విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ వేదికగా ఉపయోగించాల్సిన ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విమర్శలు,రాజకీయ దాడులకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు,మహిళలు, యువత, నిరుద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి సమయంలో ప్రజల్లో అపోహలు కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. అదేవిధంగా పోలీసు వ్యవస్థ పట్ల ఎమ్మెల్యే ప్రదర్శించిన వైఖరి కూడా ఖండనీయమని నాయకులు అన్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను అవమానించేలా ప్రవర్తించడం సమంజసం కాదన్నారు. ప్రజాప్రతినిధులు చట్టాలను గౌరవిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. నిరసనలో పాల్గొన్న కార్యకర్తలు ఎమ్మెల్యే వైఖరిని ఖండిస్తూ నినాదాలు చేశారు. కొంతసేపు రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేయడంతో అక్కడ ట్రాఫిక్‌కు స్వల్ప అంతరాయం ఏర్పడింది. అనంతరం పోలీసులు పరిస్థితిని చక్కదిద్దగా కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-ఎమ్మెల్సీ తాత మధును వెంటనే సస్పెండ్ చేయాలి**

**-కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 08 :** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం మధుసూదన్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ గౌరవాన్ని, స్పీకర్ పదవి ప్రతిష్టను కించపరిచే విధంగా ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయని అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి తట్టుకోలేక బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

**-జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మట్టా సరిత**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని కోర్టుల్లో సెప్టెంబర్ 12 జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మట్టా సరితా వెల్లడించారు. మంగళవారం జిల్లా కోర్టు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్‌లో ఇరుపక్షాల సమ్మతితో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ వెహికల్ చట్టానికి సంబంధించిన కేసులు, బ్యాంకు కేసులు, చిట్‌ఫండ్ కేసులను పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సెప్టెంబర్ 12న తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని వారు తెలిపారు.

## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా గుడ్ల గంగాధర్



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా గుడ్ల గంగాధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆరోగ్యశ్రీ ఉద్యోగులు స్థానిక కార్యాలయం లో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని జిల్లా అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా సతీష్, ఉపాధ్యక్షులు గా కమలాకర్, రాజేశ్వరి, కోశాధికారిగా రాజశేఖర్, సహాయ కార్యదర్శులు గా ఆంజనేయులు, మోహన్, శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా దాసరి మురళి, గౌరవ సలహా దారులుగా కర్నె శ్రీనివాస్, దువ్వాక రాజేష్, పందిరి శ్రీధర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షులు గుడ్ల గంగాధర్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అధ్యక్షునిగా ఎన్నుకున్న నాతోటి ఉద్యోగులందరికి రుణపడి ఉంటానన్నారు. ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన అందరికి కృతజ్ఞతలు గంగాధర్ తెలిపారు.

## కోరుట్లలో ఎలక్ట్రిక్ బైక్ పార్ట్స్ అండ్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

**-ఒకే చోట స్పేర్ పార్ట్స్, సర్వీసింగ్ సౌకర్యం**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, సెప్టెంబర్ 08 :** కోరుట్ల పట్టణంలో ఎలక్ట్రిక్ వాహన వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందుబాటు లోకి వచ్చాయి. ఆర్.బి. రెస్టారెంట్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ బైక్ పార్ట్స్ అండ్ సర్వీస్ సెంటర్ మంగళవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అజార్ ముఖ్య అతిథిగా హాజరై సెంటర్‌ను ప్రారంభించారు.మౌలానా జాకీర్, రిపోర్టర్ ముహమ్మద్ సుజాయిత్ అలీ తదితరులు పాల్గొని నిర్వాహకులు మొహమ్మద్ అజీజ్, జుబేర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.ఎలక్ట్రిక్ బైకుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో స్పేర్ పార్ట్స్, సర్వీసింగ్,రిపేర్ సేవలను ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.నాణ్యమైన స్పేర్ పార్ట్స్,మెరుగైన సర్వీసింగ్,రిపేర్ సేవలను అందుబాటు ధరల్లో అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఇకపై సర్వీసింగ్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కోరుట్లలోనే సేవలు పొందవచ్చని తెలిపారు.

## హామార ప్రసాదును కఠినంగా శిక్షించాలి

**-ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డిమాండ్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 8 :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్‌ను కించపరిచే విధంగా కల్పిత నాయకుడు అనే పుస్తకాన్ని రచించిన హామార ప్రసాదుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు సమర్పించారు. అనంతరం హామార ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. తర్వాత కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి,ఆయనపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానించేలా పుస్తకాలు రచించడం మనువాద శక్తుల కుట్రలో భాగమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ మేధావుల్లో ప్రముఖ స్థానంలో ఉన్న అంబేద్కర్‌పై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని, గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకుని ఆ పుస్తకాన్ని నిషేధించాలని, దాని ప్రచారాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. హామార ప్రసాదుపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టాలను బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, ఉయ్యాల శోభన్, వనతడుపుల అంజయ్య, దుంపల రాజనర్సయ్య, బద్ది మురళి, రాస భూమయ్య, పసుల కృష్ణ ప్రసాద్, సామల వేణుగోపాల్, జిన్న గంగా నరసయ్య, బద్ది ఆనందం, బుర్రన్న, ఉయ్యాల శేఖర్, గంగారెడ్డి, ముత్యపు రమేష్, జంగా దేవేందర్, రాజం, ఎర్ర శంకర్, పాలెం రవి, మదనపల్లి భూమయ్య, ముత్తయ్య, తెలుకంటి గంగాధర్, మునికిపెల్లి గంగా నరసయ్య, కొంతం గంగరాజ్యం, మారంపల్లి భూమయ్యతో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహణ

**చురకలు ప్రతినిధి హైదరాబాద్ సెప్టెంబర్ 08 :** తెలంగాణ ఎన్జీవో సంఘం హైదరాబాద్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, టీఎన్జీవోఎస్ పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి. ఫక్రుద్దీన్ అహ్మద్ ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమానికి తెలంగాణ ఎన్జీవో సంఘం కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేని ముజీబ్, సహాయ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు,టీఎన్జీవోఎస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కాలిద్,శంకర్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శాస్త్ర,పిఆర్‌ఓ జహంగీర్,ఎపిఆర్‌ఓ వహీద్,రామకృష్ణ, మహమ్మద్,టిజిఎసి సిటీ చైర్మన్ శ్రీకాంత్,టిజిఎసి కన్వీనర్ ఎం.బి.కృష్ణ యాదవ్,టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, చందు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ



సందర్భంగా డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మీయత, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ఎన్జీవో సంఘం నిరంతరం కృషి చేస్తోందని, ఉద్యోగుల మధ్య ఐక్యతను పెంపొందించేలా సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ముజీబ్ అన్నారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయ అదనపు సంచాలకులు సత్యనారాయణ రెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సోమిరెడ్డి, హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, అదనపు అధికారి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ కార్యాలయ అదనపు అధికారి సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా అదనపు అధికారి పూర్ణచందర్, ప్రాంతీయ సంయుక్త సంచాలకుల అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఉన్నత న్యాయస్థాన ప్రభుత్వ న్యాయవాదులు, అదనపు ప్రభుత్వ న్యాయవాదులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణలో టీఎన్జీవోఎస్ పాఠశాల విద్యాశాఖ కేంద్ర ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి. ఫక్రుద్దీన్ అహ్మద్‌తో పాటు సీనియర్ నాయకులు ఎం.డి. ఉస్మాన్ పాషా, ఉపాధ్యక్షులు భాస్కర్, ఆర్. అశోక్, యుగేష్, రవి, జాయింట్ సెక్రటరీలు రమేష్, సుదర్శన్, జయంత్ రెడ్డి, ఠాకూర్, మొయిన్, పబ్లిసిటీ సెక్రటరీలు ఎం.వై. రవి, ఫెరోజ్ అహ్మద్, అరుణ జ్యోతి, ఆర్గనైజేషన్ సెక్రటరీలు కె. శ్రీనివాస్, శివ, ఎ. శేఖర్, కల్చరల్ సెక్రటరీ అఖిలుద్దీన్, ఈసీ సభ్యులు యోగి, శివ తదితరులు సమన్వయం చేశారు.పాఠశాల విద్యాశాఖ ఫోరం సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల జాతరను విజయవంతం చేశారు.బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని డా. ముజీబ్ ఆకాంక్షించారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఫోరం సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. అతిథిగా ఎంపీడీవో సీహెచ్ గణేష్ హాజరై ఎంఇఓ బందారి మధు సమక్షంలో పురస్కారాలను అందజేశారు. ఎంపీడీవో గణేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత పిల్లలకు విద్య, బుద్ధులు నేర్పే గొప్ప బాధ్యత గురువులదేనన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. తనకు



విద్యాబోధన చేసిన గురువులను స్మరించుకుంటూ, ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని కొనియాడారు.మండల విద్యాధికారి బందారి మధు మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలల్లో సేవలందిస్తున్న 22 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ పురస్కారాలు ఉపాధ్యాయులపై మరింత బాధ్యతను పెంచుతాయని, విద్యా ప్రమాణాల పెంపు కోసం వారు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.మండలంలోని ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో దాదాపు 100 శాతం ఉత్తీర్ణత సాధించగలిగామని తెలిపారు. గోదూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఓ విద్యార్థిని 578 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిందని పేర్కొన్నారు. అదేవిధంగా బాసర ట్రిపుల్ ఐటీలో ఎనిమిది మంది విద్యార్థులు ప్రవేశాలు పొందడంతో పాటు పాలిటెక్నిక్ కళాశాలల్లో కూడా మండల విద్యార్థులు సీట్లు సాధించడం ఉపాధ్యాయుల నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర నూతన కమిటీలో జగిత్యాల జిల్లాకు నలుగురికి చోటు

**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 08 :** ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో జగిత్యాల జిల్లాకు చెందిన నలుగురు నాయకులకు రాష్ట్ర నూతన కమిటీలో చోటు లభించింది. కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభల్లో నూతన రాష్ట్ర కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు.జగిత్యాల జిల్లాకు చెందిన ఏశమేని గణేష్, ఎం.డి. ముక్రం, సుతారి రాములు, ఎం. సాయిశ్వరి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా అవకాశం పొందారు. జిల్లాలో కార్మికులు,





ఉద్యోగులు, వివిధ ప్రజాసంఘాల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, ఏఐటీయూసీని బలోపేతం చేయడంలో కీలకంగా పనిచేస్తున్న నాయకులకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడంపై జిల్లా ఏఐటీయూసీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర కౌన్సిల్‌లో అవకాశం కల్పించిన ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక వర్గం, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మరింత బాధ్యతతో పనిచేస్తామని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలో ఏఐటీయూసీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మిక హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల అమలు, కార్మిక సంక్షేమ పథకాల సాధన, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.రాష్ట్ర మహాసభల సందర్భంగా జిల్లాకు చెందిన నలుగురు నాయకులకు రాష్ట్ర స్థాయి బాధ్యతలు దక్కడం జగిత్యాల జిల్లా ఏఐటీయూసీకి మరింత ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని నాయకులు పేర్కొన్నారు.

# చలో హైదరాబాదును విజయవంతం చేయండి



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట ప్రతినిధి 08 :** టిజిఇజెఎసి పిలుపు మేరకు ఎల్లారెడ్డిపేట మండలంలో చలో హైదరాబాదును జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ సాధనకై సెప్టెంబర్ 10న తలపెట్టిన చలో హైదరాబాదును జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారము నేతలు పోస్టర్ను ఎల్లారెడ్డిపేట మండల తాసిల్దార్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మండలం నుండి ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే వివిద దశల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుచేసి ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగుణంగా వెంటనే ఓ పి ఎస్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.పిఆర్సి పెండింగ్,డి.ఏ ల చెల్లింపు ఉద్యోగుల పెండింగ్ బిల్లుల పరిష్కారం ఆరోగ్య పథకం అమలు తదితర సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం. సెప్టెంబరు 10న 'హైదరాబాదులో కదం తొక్కుదాం 'అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్వాడి గంగరాజు, అవురం సుధాకర్ రెడ్డి, లాల శ్రీనివాసు, కదిరి శ్రీనివాస్ , ఎండి ఇబ్రహీం, ఈ అశోక్ , బావికాడి రామచంద్రం, కాంభోజ సతీష్, జీ శ్రీనివాసు, కొప్పుల లక్ష్మణ్, బంటు బాలకిషన్, బట్టారి సంపత్ కుమార్, ఎలగందుల ఆంజనేయులు, బాధ వేణి గోపి, ఎంపీడీవో సిబ్బంది మరియు ఎమ్మార్వో సిబ్బంది, భాగస్వామ్య సంఘాల నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ పై చర్య తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు

**-ఎమ్మెల్సీ తాతా మధు పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పిర్యాదు**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 08 :** ఎమ్మెల్యే శంకర్‌పై చర్య తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎమ్మెల్సీ తాతా మధు పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఎస్సై రమేష్ గౌడ్ కు పిర్యాదు చేశారు.కెసిఆర్ చనిపోవాలని సీఎం రేవంత్ రెడ్డి తన ఎమ్మెల్యే వీర్ల శంకర్‌తో మాట్లాడించడం సబబు కాదని వెంటనే శంకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట ఎస్సై రమేష్ గౌడ్‌కు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి ఆధ్వర్యంలో మంగళవారం ఫిర్యాదు చేయగా ఎమ్మెల్సీ తాతామధుపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సై రమేష్ గౌడ్కు మంగళవారం ఫిర్యాదు చేశారు.నిన్న అసెంబ్లీ సమావేశం ప్రారంభమయ్యే సమయంలో ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు,బూతు పురాణాలు చేసిన తనపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్ ఆధ్వర్యంలో ఎస్సై రమేష్ గౌడ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఆయనతోపాటు మండల నాయకులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 08 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర 9మంది లబ్ధిదారులకు 3లక్షల70వేల రూపాయల చెక్కులను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 102మంది లబ్ధిదారులకు 48 లక్షల 37వేల రూపాయల చెక్కులను వివిధ గ్రామాలలో పంపిణీ చేస్తున్నట్లు ఆమె అన్నారు.ఆపరేషన్లు చేయించుకున్న.వైద్యం కోసం ఖర్చుపెట్టిన.వాటి ఆసుపత్రి బిల్లులు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు అంతేకాకుండా అత్యవసర చికిత్స కోసం నిమ్స్‌లో చికిత్స పొందితే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా ఎల్ఓసి అందించడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల కోసం పది లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సహాయం ఆరోగ్యశ్రీ కింద అందించడం జరుగుతుందని అన్నారు ఈ చెక్కులను అందించిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి నాయకులు ఎస్.కె గౌస్ సిరిపురం మహేందర్ దొమ్మాటి రాజు జెల్ల గణేష్. నవీన్‌నల్ల పరుశురాములు దివ్యభారతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిన టిఇపిఏ వ్యవస్థాపకులు ధార మధు




**చురకలు ప్రతినిధి,మంథని, సెప్టెంబర్ 8 :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్‌పి)లో తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టిఇపిఏ) వ్యవస్థాపకులు ధార మధు చేరారు. సోమవారం హైదరాబాద్‌లో టిఆర్‌పి వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ధార మధు పార్టీలో చేరడంతో విద్యా రంగంలో టిఆర్‌పి మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యారంగ సమస్యలపై ధార మధు చేస్తున్న కృషి పార్టీకి మరింత ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధార మధుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మెరుగు చందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవిత బీమా కుటుంబాలకు ధీమా....

**-శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఒకే రోజు 5 బీమా చెక్ పంపిణీ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 8 :** జీవిత బీమా చేసుకున్న వారికి వారి కుటుంబాలకు ధీమాగా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ డి శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం సతీష్ అన్నారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ జోన్, వరంగల్ డివిజన్, వరంగల్ బ్రాంచ్, ములుగు బ్రాంచ్, భూపాలపల్లి బ్రాంచ్, తొర్రూర్ బ్రాంచ్ ల నుండి ఒకే రోజు 5 జీవిత బీమా చెక్కులను పంపిణీ చేయడం జరిగింది., నామినీ గా ఉన్నటువంటి రేణుక కి, 6,12,000 రూపాయలు అలాగే ఇస్లావత్ మౌనిక కి 2,96, 423 రూపాయలు అలాగే చేల సుమలత కి, 2,96,710 రూపాయలు అలాగే ముల్కం స్వరూప కి 2,55,436 రూపాయలు అలాగే ఇజ్జగిరి లలిత కి 3,49,707 రూపాయలు అందజేయడం జరిగింది.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో జీవిత బీమా చేసుకుంటే వారి కుటుంబాల్లో వెలుగు నిండుతుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ జీవిత బీమా చేసుకొని ధీమాగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,కంపెనీ క్లెయిమ్స్ డిపార్ట్మెంట్ నవీన్,రవి ,వరంగల్ డీజీఎం సతీష్ కుమార్,వరంగల్ డివిజనల్ మేనేజర్ వినయ్ కుమార్,వరంగల్ డివిజన్ బ్రాంచ్ మేనేజర్లు, ఎంప్లాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొడదాం

**-చల్లూరులో సీఐటీయూ నిరసన**



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 08 :** కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పార్టీ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పిల్లి రవి యాదవ్ మండిపడ్డారు. మంగళవారం వీణవంక మండలం చల్లూరు బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడుతూ..ప్రైవేటీకరణ వల్ల కార్మికుల ఉపాధి దెబ్బతినడమే కాకుండా సామాన్యులకు ప్రజా సేవలు దూరం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడానికి కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గుంపుల సంపత్, ఎండి కమ్రుద్దీన్, సదయ్య, గట్టయ్య, లసుమయ్య, సమ్మయ్య, ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివో సంఘ భవనాలకు భూ విరాళం



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 08 :** వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సంఘాల మహిళలకు ప్రభుత్వం నుండి రెండు వివో భవనాలు మంజూరుకాగా సంఘాలకు భవనాల నిర్మాణానికి మూడు గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పరిపాటి జనార్ధన్ రెడ్డి కుమారుడు డాక్టర్ పరిపాటి శరత్ కుమార్ రెడ్డి (అపోలో ఆర్థోపెడిక్ సర్జన్ హైదరాబాద్)తల్లిదండ్రుల జ్ఞాపకార్థం భూదానం చేశారు.గ్రామ సర్పంచ్ గజ్జెల మొగిలయ్య తో తెలపగా వారి చొరవతో రెండు వివో సంఘాలకు, గుంటన్నర భూమి చొప్పున,మూడు గుంటల భూమిని, మంగళవారం రిజిస్ట్రేషన్ చేసి విరాళంగా అందజేశారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మహిళా సంఘాలకు భూదానం చేసిన డాక్టర్ శరత్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు మహిళా సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు పుష్పలీల,వివోల అధ్యక్షురాళ్లు మంజుల,మౌనిక సీఏలు లక్ష్మి, పుష్ప, సంఘ సభ్యురాలు నాగజ్యోతి,లతా శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 8 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని. సప్తగిరి కాలనీలో నివాసముంటున్న సిరివేన అక్షయ జిఎన్ఎమ్ నర్సింగ్ విద్యార్థికి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థి చదువుతున్న 3 సంవత్సరాల కోర్స్ కు సంబంధించిన ఆర్థిక సహాయం అందించడానికి గోదావరిఖని మేదర్ బస్తి లో ని. చంద్రశేఖర్ కిరణ మర్చంట్ నిర్వాహకులు సిహెచ్ కిషోర్ తన తండ్రి సిహెచ్ చంద్రశేఖర్ జ్ఞాపకార్థం విద్యార్థి చదువుపించడానికి ముందుకు రావడం జరిగింది. ప్రతినెల 1000 రూపాయలు చొప్పున అమ్మాయికి ఇవ్వడం జరుగుతుంది. దీనిలో భాగంగా బుధవారం విద్యార్థికి 4నెల వేయి రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డా, సురభి శ్రీధర్ మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని. దీనిలో భాగంగానే గోదావరిఖని సప్తగిరి ప్రాంతానికి చెందిన విద్యార్థికి జిఎన్ఎమ్ చదువుకోవడానికి మూడు సంవత్సరాలకు అయ్యే ఖర్చును సిహెచ్ కిషోర్ తన తండ్రి జ్ఞాపకార్థం ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. దీనిలో భాగంగా మంగళవారం వేయి రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు. మూడు సంవత్సరాల పాటు ప్రతినెల 1000 రూపాయలు చొప్పున విద్యార్థి అకౌంట్లోకి వేయడం జరుగుతుందని తెలిపారు. అమ్మాయి తల్లిదండ్రులు అమ్మాయి చిన్న వయసులోనే అనారోగ్యంతో చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో ఉంటూ విద్యార్థి యొక్క అమ్మమ్మ కూలి పని చేసుకుంటూ చదువుపించడం జరుగుతుందని తెలిపారు. అమ్మాయి చదువు కోసం తమ సంస్థను ఆర్థిక సాయం కోరగా సిహెచ్ కిషోర్ చంద్రశేఖర్ కిరణ మర్చంట్ నిర్వాహకులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం చేస్తున్న కిషోర్ కు తమ సంస్థ పక్షాన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా అన్నారు. విద్యార్థి చదువుకు పూర్తయ్య వరకు ఆర్థికసహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ గడవేన సదానందం, విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌ను దూషించిన ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 08 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం శాసనసభ స్పీకర్ ను దూషించిన తాత మధు దిష్టిబొమ్మను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిద రాజేందర్ మాట్లాడుతూ దళితుడైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాదను ఎమ్మెల్సీ తాతా మధు ఇష్టం వచ్చిన రీతిలో దుర్భాషలాడడం నిజంగా సిగ్గుచేటు అన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకుల అహంకారం మితిమీరిపోయిందని అన్నారు దిష్టిబొమ్మ దహనం సమయంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై దిష్టిబొమ్మను లాక్కునే ప్రయత్నం చేశారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి నాయకులు షేక్ గౌస్ సద్ది లక్ష్మారెడ్డి బాపురెడ్డి. గిరిధర్ రెడ్డి. చరణ్ గౌడ్ మధు శ్రీనివాస్ రెడ్డి మరి శ్రీనివాసరెడ్డి. బండారి బాల్ రెడ్డి శ్రీనివాస్ తిరుపతి గౌడ్ సంతోష్ గౌడ్ మధుసూదన్ రెడ్డి మల్లారెడ్డి నంది కిషన్. రాజిరెడ్డి శ్రీకాంత్. దేవానందం , చెన్ని బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వైద్యానికి చిరునామా.. అశ్విని ఆసుపత్రి

**-నాలుగు దశాబ్దాలుగా వైద్య సేవలు.. అత్యాధునిక క్యాత్ ల్యాబ్‌తో గుండె చికిత్సలు**

**-నాలుగు నెలల్లో 80 మందికి అంజియోగ్రామ్ 30 మందికి స్టంట్లు**

**-అతితక్కువ ప్యాకేజీతో గుండె రోగులకు చికిత్స**

**-పలువురిని ప్రాణాపాయం నుంచి కాపాడిన వైద్య బృందం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 08 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మారుమూల ప్రాంతమైన ఎల్లారెడ్డిపేటలో అత్యాధునిక వైద్య సేవలకు వేదికగా అశ్విని మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిలుస్తోంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకు రావాలనే లక్ష్యంతో నాలుగు దశాబ్దాలుగా సేవలందిస్తున్న అశ్విని ఆసుపత్రి..కాలానుగుణంగా ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగుతోంది.

**అత్యాధునిక క్యాత్ ల్యాబ్‌తో గుండె వైద్యం**

ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక క్యాత్ ల్యాబ్ ద్వారా గుండె సంబంధిత వ్యాధులకు ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నారు.గుండెకు సంబంధించిన సమస్యలను సకాలంలో గుర్తించి,అవసరమైన చికిత్స అందించడం ద్వారా రోగులకు ప్రాణా పాయం నుంచి రక్షణ కల్పిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు.గుండె వైద్య నిపుణులు డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం క్యాత్ ల్యాబ్ ద్వారా గుండె రోగులకు అవసరమైన పరీక్షలు, చికిత్సలు అందిస్తోంది.

**నాలుగు నెలల్లో 80 మందికి అంజియోగ్రామ్ పరీక్షలు**

గత నాలుగు నెలల్లోనే అశ్విని ఆసుపత్రిలో 80 మంది గుండె వ్యాధి బాధితులకు అంజియోగ్రామ్ పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గోవర్ధనం సత్యనారాయణ స్వామి, మేనేజింగ్ డైరెక్టర్ అభినయ్, గుండె వైద్యులు డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.అంజియోగ్రామ్ పరీక్షల ద్వారా గుండె రక్తనాళాల్లో ఉన్న బ్లాకులను గుర్తించి, రోగి పరిస్థితిని బట్టి తదుపరి చికిత్సను నిర్ణయిస్తున్నట్లు వారు వివరించారు.

**30 మందికి గుండెలో స్టంట్లు**

అంజియోగ్రామ్‌లో గుండె రక్తనాళాల్లో బ్లాకులు ఉన్నట్లు గుర్తించిన 30 మంది రోగులకు స్టంట్లు వేసినట్లు వైద్యులు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో చికిత్స అందించడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పలువురు రోగులను కాపాడి వారి ప్రాణాలను రక్షించగలిగామని తెలిపారు.గుండె రక్తనాళాల్లో బ్లాకులు ఉన్న రోగులకు అవసరమైన చికిత్సను అందించడంతో పాటు అతితక్కువ ప్యాకేజీ ద్వారా స్టంట్ చికిత్సను అందిస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే గ్రామీణ ప్రాంత ప్రజలకు గుండె వైద్యం మరింత అందుబాటులోకి వస్తోందని తెలిపారు.

**సకాలంలో వైద్యం.. ప్రాణాలకు రక్షణ**

గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రతి నిమిషం ఎంతో కీలకమని వైద్యులు పేర్కొంటున్నారు. గుండె రక్తనాళాల్లో బ్లాకులు ఏర్పడినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం, అవసరమైన పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రాణాపాయాన్ని తగ్గించవచ్చని సూచిస్తున్నారు.స్థానికంగానే క్యాత్ ల్యాబ్, గుండె వైద్య నిపుణుల సేవలు అందుబాటులో ఉండటంతో ఎల్లారెడ్డిపేటతో పాటు పరిసర మండలాల ప్రజలకు అత్యవసర గుండె వైద్యం చేరువైందని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి.

**ఆరోగ్యశ్రీతో డయాలసిస్ సేవలు**

కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు కూడా అశ్విని ఆసుపత్రి సేవలు అందిస్తోంది.ఆరోగ్యశ్రీ పథకం ద్వారా డయాలసిస్ సేవలు అందుబాటులో ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతోంది.స్థానికంగానే డయాలసిస్ సేవలు పొందే అవకాశం కల్పించడం ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులను తగ్గిస్తోంది.

**నరాలు, ఎముకలు, కీళ్లకు ప్రత్యేక వైద్యం**

నరాల సంబంధిత వ్యాధులతో పాటు ఎముకలు,కీళ్ల సమస్యలకు ప్రత్యేక వైద్య నిపుణులతో చికిత్స అందిస్తున్నారు.అవసరమైన సందర్భాల్లో శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు.ముఖ్యంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు సహా ఆర్థోపెడిక్ విభాగంలో ఆధునిక చికిత్సా విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు.

**పాము కాటు.. విషం తాగిన వారికీ అత్యవసర సేవలు**

అత్యవసర వైద్య సేవల్లోనూ అశ్విని ఆసుపత్రికి స్థానికంగా ప్రత్యేక గుర్తింపు ఉంది.పాము కాటు,విష పదార్థాలు తీసుకోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో చికిత్స అందించి పలువురి ప్రాణాలను కాపాడిన అనుభవం ఆసుపత్రికి ఉందని వైద్యులు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అందుబాటులో ఉండే వైద్యశాల ఎంతో అవసరమని,ఆ దిశగా అశ్విని ఆసుపత్రి నిరంతరం సేవలు అందిస్తోందని పేర్కొన్నారు.

**నాలుగు దశాబ్దాల సేవా ప్రస్థానం**

అశ్విని ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ గోవర్ధనం సత్యనారాయణ స్వామి, ఆయన తనయుడు, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ అభినయ్ సారథ్యం లో నాలుగు దశాబ్దాలుగా ఎల్లారెడ్డిపేట ప్రాంతంలో వైద్య సేవలు కొనసాగుతున్నాయి.కాలానుగుణంగా ఆధునిక వైద్య సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకు రావడం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు.గుండె వైద్యం, క్యాత్ ల్యాబ్ సేవలు, అంజియోగ్రామ్, స్టంట్ చికిత్సలతో పాటు కిడ్నీ రోగులకు డయాలసిస్, నరాల వ్యాధులు, ఎముకలు, కీళ్ల సమస్యలు, మోకాళ్ల మార్పిడి, అత్యవసర వైద్యం తదితర సేవలను అందుబాటులో ఉంచడం అశ్విని ఆసుపత్రి ప్రత్యేకతగా నిలుస్తోంది. మారుమూల ప్రాంతంలో ప్రారంభమైన ఆసుపత్రి నాలుగు దశాబ్దాల కాలంలో ఆధునిక వైద్య సేవలకు కేంద్రంగా ఎదగడం విశేషం. గత నాలుగు నెలల్లో80 అంజియోగ్రామ్ పరీక్షలు,30 స్టంట్ చికిత్సలు నిర్వహించినట్లు వైద్యులు వెల్లడించడం ద్వారా గుండె వైద్య విభాగంలో అందిస్తున్న సేవల విస్తృతిని తెలియజేస్తోంది.గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్యం.. అందుబాటు ధరల్లో చికిత్స.. అత్యవసర వేళల్లో సకాలంలో వైద్య సేవలు ఈ లక్ష్యాలతో అశ్విని మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎల్లారెడ్డిపేట ప్రాంత ప్రజలకు వైద్య భరోసాగా నిలుస్తోంది.



# దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా చంద్రకళ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 8 :** దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన ఉద్యమ కళాకారిణి, దళిత రత్న అవార్డు గ్రహీత దెబ్బేట చంద్రకళను నియమించారు.ఈ మేరకు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రమౌళి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం చంద్రకళ నిరంతరం పోరాడుతున్నారని చంద్రమౌళి పేర్కొన్నారు.దళిత మహిళల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి చంద్రకళ కృతజ్ఞతలు తెలిపారు.ఆమె నియామకం పై పలువురు దళిత,బహుజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



# హామీలు నిలబెట్టుకోలేకనే దిగజారుడు రాజకీయాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు ప్రశ్నిస్తుంటే, సమాధానం చెప్పలేక రేవంత్ రెడ్డి సర్కార్ ఆకతాయి వేషాలు వేస్తోందని, ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు తెలంగాణ ప్రజలే రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని జగిత్యాల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫార్మ్ హౌస్ ముట్టడికి కాంగ్రెస్ పార్టీ పిలుపునివ్వడంపై ఆమె తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ నాయకులు కేసీఆర్పై దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు నేపథ్యంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రతినిధులను పోలీసుల ద్వారా గృహ నిర్బంధం చేయడాన్ని విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఖండించారు. కాంగ్రెస్ శ్రేణులకు ఎస్కార్టు ఇచ్చి ప్రోత్సహిస్తూ,ప్రతిపక్ష బీఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడమేన ప్రజాపాలన అంటే అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి కేసీఆర్ అని,అలాంటి గొప్ప నాయకుడిపై ఇటువంటి నీచ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని విజయలక్ష్మి దేవేందర్ రెడ్డిహితవు పలికారు. ప్రజాప్రతినిధులు, మహిళా ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకే రక్షణ లేని పరిస్థితిని తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి పాలనను తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం గమనిస్తుందన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళుతెరిచి ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి హితవు పలికారు.

# కమిటీ అధ్యక్షునిగా ముజాహిద్ హుస్సేన్ ఎన్నిక



**చురకలు విలేఖరి,హుజురాబాద్, సెప్టెంబర్, 08 :** హుజురాబాద్ పట్టణంలో ఆదివారం జరిగిన జామి మస్జిద్ ఆవరణములో జరిగిన హుజరాబాద్ పట్టణంలో ఉన్న మున్సిపల్ 30 వార్డులలో ఉన్న ముస్లిం సోదరులు అందరూ కదిలి వచ్చి హుజురాబాద్ జమే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఎన్నికలలో ఓటు వేసే హక్కు కల్పించారు పట్టణం ఉన్న ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరు ఓటు వేయడానికి వచ్చేటప్పుడు వారికి సంబంధించిన ఆధార్ కార్డు ఉన్న వ్యక్తులకే ఓటు వేసే హక్కు కల్పించారు అందుకే ఎంతమందికి ఆధార్ కార్డు ఉందో వారు వచ్చి ఓట్లు వేశారు హుజరాబాద్ పట్టణంలో ఉన్న జామే మస్జిద్ ఆవరణములో ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న ముస్లిం సోదరులు వచ్చి వారి యొక్క ఓటు హక్కును ఉపయోగించుకున్నారు అధ్యక్షునిగా ముగ్గురు పోటీ చేయగా జనరల్ సెక్రెటరీ ముగ్గురు పోటీ చేయగా వారిలో నుండి ఒక్కరిని ఎన్నుకోవాలని నిర్వహించారు కార్యవర్గ సభ్యులు 12 మంది ఉన్న దానిలో నుండి 8 మందిని ఎన్నుకోవాలని ఎన్నికల నిర్వహణ అధికారి మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులలో నుండి మీకు నచ్చిన అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించుకోవాలని అయినా తెలియజేశారు జరిగిన ఎన్నికలలో వారికి నచ్చిన అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో ప్రజలు వారిని గెలిపించుకున్నారు జామే మస్జిద్ ఈద్గా ఖబరస్థాన్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ అంజా దౌ ఖాన్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అశ్వక్ అశ్న జాయింట్ సెక్రెటరీ కాజా కలీముద్దీన్ అమీర్ కోశాధికారి మహమ్మద్ అస్మతుల్లా ఖాన్ కార్యవర్గ సభ్యులు మహ్మద్ హబీబ్ మహమ్మద్ ఫయాజుద్దీన్ మహమ్మద్ రియాసత్ అలీ ఇర్షత్ మహమ్మద్ హుస్సేన్ మహమ్మద్ బాబా తాజుద్దీన్ ఇర్ఫాన్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ లకు ముస్లిం ప్రజలు భారీ ఓట్లతో ఎన్నుకున్నారు.జరిగిన ఎన్నికల్లో 733 ఓట్లు పోలు కాగా ముజేహిద్ హుస్సేన్ కు 465ఓట్లు, ఇమ్రాన్ కు 202,నవాబ్ కు 56 ఓట్లు రావడం జరిగింది.

# తాత మధుసూదన్ దిష్టి బొమ్మ దహనం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 08 :** రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రం వెల్గటూర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు, పార్టీ శ్రేణులు అంబేద్కర్ కూడలి వద్ద మంగళవారం తాత మధుసూదన్ దిష్టి బొమ్మ దహనం చేశారు. బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన మధుసూదన్ రాజీనా మా చేయాలని డిమాండ్ చేశారు. గౌరవ ప్రదమైన స్పీకర్ హోదాలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా

# కోవెల నారాయణకు అవార్డు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 08 :** కల్వకోటజెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన హిందీ పండిత్ తిరు కోవెల నారాయణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమం లో ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గుగ్గిళ్ల రమేష్,ఉపసర్పంచ్ రవితేజ,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు,జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రిలోచన్ రెడ్డి,ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు కట్కం సురేందర్ తదితరులు కోవెల నారాయణను ఘనంగా అభినందించారు. ఉపాధ్యాయుడిగా ఆయన అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం కల్వకోట గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు మరింత ఉత్తమ విద్యను అందిస్తూ భవిష్యత్తులోనూ సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 8 :** కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎంఎల్సీలను అక్రమంగా అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసు లను పెట్టి అక్రమంగా అడ్డుకున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా హైదరాబాద్ బయలుదేరుతున్న బిఆర్ఎస్ నాయకులను మంగళవారం రాయికల్ పోలీసులు బీఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ ,ఎలిగేటి అనిల్,నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,కొయ్యాడి మహిపాల్ రెడ్డి, జకిలేటి హరీష్ రావు, మహేష్ గౌడ్ లను ముందస్తు అరెస్ట్ చేశారు.

# విద్యార్థులకు దుస్తులు,షూస్ పంపిణీ



**చురకలు విలేకరి,బీర్పూర్, సెప్టెంబర్ 8 :** బీర్పూర్ పీఎం శ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం అందించిన స్కూల్ డ్రెస్, షూస్ పంపిణీ చేశారు.బీర్పూర్ సర్పంచ్ ఎలమట్ల హరీష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దుస్తులు,షూస్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, చైర్మన్ శ్రీలత,వార్డు సభ్యుడు సుభాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొడుకులు పోషించడం లేదని వృద్ధురాలి ఫిర్యాదు

**-త్వరగా సమస్య పరిష్కరించాలని డిప్యూటీ సీఎం ఆదేశం**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** తనను కొడుకులు పోషించడం లేదని, తనకు న్యాయం చేయాలని మెట్పల్లి పట్టణంలోని ఆరపేటకు చెందిన వృద్ధురాలు చౌటపల్లి సత్తెమ్మ సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సమాచారం అందుకున్న డిప్యూటీ సీఎం సమస్యను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ను ఆదేశించారు.డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు సత్తెమ్మ సమస్యను సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. రాబోయే శనివారం సంబంధిత కుటుంబ సభ్యులను పిలిపించి హియరింగ్ నిర్వహించి, వృద్ధురాలి సమస్యను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చౌటపల్లి సత్తెమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు మల్లేశ్, ఉశాలు, ఒక కుమార్తె ఉన్నారని, అందరికీ వివాహాలు కాగా కుమారులిద్దరూ వేర్వేరుగా నివసిస్తున్నారని తెలిపారు. సుమారు మూడేళ్ల క్రితం ఆమె భర్త మృతి చెందడంతో అప్పటి నుంచి సత్తెమ్మ ఒంటరిగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. భర్త జీవించి ఉన్న సమయంలో ఇద్దరు కుమారులకు మూడెకరాల చొప్పున భూమిని ఇచ్చారని, సత్తెమ్మ పేరిట 2.15 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. భర్త మరణానంతరం తన పేరిట ఉన్న భూమిని కుమారులిద్దరూ సమానంగా పంచుకున్నారని, ఆ సమయంలో రూ.2 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారని సత్తెమ్మ ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే అనంతరం హామీ మేరకు పోషణ అందకపోవడంతో తన జీవనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తనకు న్యాయం చేయాలని ప్రజావాణిలో అధికారులను కోరారు. వృద్ధురాలి ఫిర్యాదును సానుకూలంగా పరిశీలించి, సీనియర్ సిటిజన్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం హియరింగ్ నిర్వహించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు.

# అనామలీస్,నో మ్యాపింగ్ ఓటర్ల పకడ్బందీ విచారణ జరపాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామలీస్,నో మ్యాపింగ్ ఓటర్ల కేసులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పకడ్బందీగా హియరింగ్ నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై సంబంధిత ఈఆర్వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల వివరాల పరిశీలన సందర్భంగా గుర్తించిన అనామలీస్,నో మ్యాపింగ్ కేసులను పూర్తిస్థాయిలో పరిశీలించి, సంబంధిత ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం ప్రతి కేసుకు సంబంధించి నిర్దేశిత విధివిధానాల ప్రకారం హియరింగ్ నిర్వహించాలని, హియరింగ్ సమయంలో ఓటర్లు సమర్పించే ఆధారాలు, వివరాలను సమగ్రంగా పరిశీలించి, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు అనవసరంగా తొలగించబడకుండా, అదే సమయంలో అర్హత లేని లేదా తప్పులున్న నమోదులు కొనసాగకుండా చట్టబద్ధమైన విధానం లో పూర్తి పారదర్శకతతో ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను పకడ్బందీగా పూర్తి చేయడంతో పాటు, నోటీసుల జారీ, హియరింగ్స్ నిర్వహణ, ఓటర్లు సమర్పించిన ఆధారాల పరిశీలన, తీసుకున్న నిర్ణయాలు తదితర వివరాలను నిర్దేశిత విధానం ప్రకారం నమోదు చేయాలని ఈఆర్వోలు,ఏఈఆర్వోలకు సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో నిష్పక్షపాతంగా,పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి కేసును జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్‌లో గల ఈవీఎం గోదాంను మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, గోదాం భద్రత,రక్షణకు సంబంధించిన అంశాల పై సమగ్ర నివేదికలను ఎన్నికల సంఘానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంలు,వీవీప్యాట్ల భద్రతకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై కూడా ఆరా తీశారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఈవీఎం గదులు, వీవీప్యాట్ గదుల్లో ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను రాజకీయ పార్టీ ప్రతినిధులతో పరిశీలించి,సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,జగిత్యాల ఆర్డీవో మధు సూదన్,అర్బన్ తహసీల్దార్ రాం మోహన్,ఎన్నికల పర్యవేక్షకులు జ్యోతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ పుల్ల కరుణాకర్‌కు ముజాహిద్ హుస్సేన్ సన్మానం

**చురకలు విలేఖరి,హుజురాబాద్, సెప్టెంబర్, 08 :** పుల్ల కరుణాకర్ ఐపీఎస్ సెలక్షన్ సెలబ్రేషన్ కార్యక్రమం మంగళవారం రోజు కమలాపూర్ మండలంలో ఉప్పల్ గ్రామంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రెంటాల సుహాసిని మనోజ్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు జి బిక్షపతి జగన్ మోహన్ రెడ్డి మహమ్మద్ సలావుద్దీ న్ ఆధ్వర్యంలో ఇటీవల ఐపీఎస్ సెలక్షన్ జరిగిన నియామకములో పుల్ల కరుణాకర్ ఐపీఎస్ సెలక్షన్ అయిన సందర్భంగా వారి ఉప్పల్ గ్రామానికి వచ్చిన సందర్భంగా పుల్ల కరుణాకర్ కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శాలువాతో పుష్పగుచ్చాలతో కరుణాకర్ కు భారీ ఎత్తున సన్మానం చేసి స్వీట్ తినిపించటం జరిగింది ఈ కార్యక్రమం హుజరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రెంటాల సువాసిని మనోజ్ రావు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐపిఎస్ కరుణాకర్ భార్య తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖలో జాయింట్ కమిషనర్ గా ఎస్ రజిని పనిచేస్తున్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమం లో జాయింట్ కమిషనర్ ఎస్ రజినితోపాటు వైద్య ఆరోగ్య శాఖలో స్టాఫ్ నర్స్ ఇంద్ర కూడా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కొన్ని వందలాది మంది చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుండి మరియు హైదరాబాద్ మరియు జిల్లాలతో పాటు చాలామంది ఉద్యోగులు రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు ఇతర శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంతో భారీ ఎత్తున విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు



మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ఐపీఎస్ పుల్లా కరుణాకర్ రేపటి తరుణంలో పైస్థాయి హోదాలలో ప్రమోషన్లు తీసుకొని ఒకరోజు తెలంగాణ రాష్ట్రానికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అధికారిగా ఎదగాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా అన్నారు ప్రతి ఒక్కరికి అవసరం పడే శాఖ పోలీస్ శాఖ అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సంతోషంగా ఈ సందర్భంగా చెప్పినారు ఈ కార్యక్రమంలో హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వి ప్రణవ్ బాబు హుజరాబాద్ ఏసిపి మాధవి హుజురాబాద్ సిఐ కరుణాకర్ ఇతర శాఖ అధికారులు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గూడెంలో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 08 :** ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గూడెంలో ఆరు బ్లాక్ లలో మొత్తం 48 ఇండ్లు జీ ప్లస్ విధానంలో ఇందిరమ్మ ఇండ్లు ఉండగా, జిల్లా కలెక్టర్ పరిశీలించి.. మొత్తం ఎన్ని కుటుంబాలు నివాసం ఉన్నాయిసౌకర్యాలపై ఆరా తీశారు.డీఎంఎఫ్టీ నిధుల తో చేపట్టిన అభివృద్ధి పనుల ను పరిశీలించారు. ఎంపీ ల్యాడ్స్ తో బోర్ వేయగా, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్,తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓలచ్చాలు తదితరులు పాల్గొన్నారు.



# వెల్గటూర్ మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాణం

**చురకలు, విలేఖరి,వెల్గటూర్, సెప్టెంబర్ 08 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను మంగళవారం ఎంఆర్సీలోజరిగిన మండల స్థాయి ఉపాధ్యాయ వేడుకల్లో ఘనంగా సన్మానించారు. విద్యారంగ అభివృద్ధికి విశేష సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. స్కూల్ అసిస్టెంట్ విభాగంలో వెంకటేశం,నాగయ్య, సతీష్,వెంకటేశ్వర్ రెడ్డి,రాధిక, గంగయ్య,విజయగీత, రాధా కిషన్, కృష్ణ ప్రసాద్,నసీమ్ సుల్తానా ఎల్ ఎఫ్ ఎల్ ఎచ్ఎం విభాగంలో అనిల్ కుమార్,అరుణ,శ్రీనివాస్, వనజ,




ఎస్ జి టి విభాగంలో రాజేశ్వరి, రోజా,దేవేంద్ర,అపర్ణ,సతీష్ కుమార్, లచ్చయ్య,రమేష్,ఎఫ్ఎల్ఎన్ విభాగంలో ప్రవలిక,వనిత, చంద్రశేఖర్, రమ్యశ్రీ లు ఎంపికయ్యారు.జిల్లా స్థాయి లో అవార్డ్ తీసుకున్న కొండల్ రెడ్డి, రవీందర్, మహేష్ లనుఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురువక్తలు ఉపాధ్యాయుల సేవలనుకొనియాడుతూ సమాజ నిర్మాణంలో వారి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అమూల్యమని, సన్మాన గ్రహీతల్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకట ప్రసాద్,ఎం ఈ ఓ ప్రభాకర్, వెల్గటూర్ సర్పంచ్ కవిత గోపి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోళ్ళ తిరుపతి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కూస లక్ష్మణ్, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పుదరి రమేష్, ఉన్నత పాఠశాల వెల్గటూర్ ఇంచార్జ్ ఎచ్ ఎం కొండల్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.